

సూర్య దినపత్రిక

www.suryaa.com

19వ వసంతంలోకి ...

శుక్రవారం,28 నవంబర్ 2025

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

8 పేజీలు

# రైతన్నా మేమున్నాం



- మంత్రి కందుల దుర్గేష్
- తాడిపర్రులో “రైతన్నా మీ కోసం” కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్
- రూ.15 లక్షల గోదావరి పుష్కరాల నిధులతో తాడిపర్రు గ్రామ శివాలయానికి అప్రోచ్ రోడ్డు సౌకర్యం కల్పిస్తామని హామీ

**నిడదవోలు,మేజర్‌న్యూస్ :** అన్నదాతల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. నవంబర్ 24 నుండి డిసెంబర్ 2 వరకు ప్రభుత్వం రైతన్నా మీ కోసం కార్యక్రమాన్ని చేపట్టిన నేపథ్యంలో మంత్రి కందుల దుర్గేష్ శనివారం నిడదవోలు నియోజకవర్గంలోని తాడిపర్రు గ్రామానికి వెళ్లి అన్నదాతలను స్వయంగా కలిశారు. స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన రైతన్నా మీ కోసం కార్యక్రమంలో రైతులతో కలిసి పాల్గొన్నారు. రైతుల సమస్యలను అడిగి తెలుకున్నారు.అన్నదాతలకు అండగా ఉండేందుకు కూటమి ప్రభుత్వం వ్యవసాయంలో నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, వ్యవసాయంలో సాంకేతికత, ఆహార శుద్ధి, ప్రభుత్వ మద్దతు,పాడి రైతులకు అండ, ప్రకృతి సేద్యం,ఫుడ్ ప్రాసెసింగ్ తదితర పటిష్టమైన పంచసూత్ర ప్రణాళికతో ముందుకు వెళ్తోందని అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ క్రింద అందిస్తున్న ఆర్థికసాయం,ధాన్యం సేకరించిన 4 గంటల్లోనే రైతుల ఖాతాలో నగదు జమ, గత ప్రభుత్వ ధాన్యం బకాయిలు విడుదల, ప్రకృతి విపత్తులకు పంటనష్టపోయిన రైతులకు పరిహారం తదితర కూటమి ప్రభుత్వం రైతులకు అందిస్తున్న మేలును వివరించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం రైతన్నల కోసం ఇప్పటివరకు ఏం చేసింది, భవిష్యత్ లో చేయనుందో తెలిపేలా సీఎం రాసిన లేఖను కరపత్రాల రూపంలో పంపిణీ చేశారు. అన్నదాతల సంక్షేమం కోసం వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.ఈ క్రమంలో ప్రకృతి వ్యవసాయంపై మక్కువ పెంచుకోవాలని సూచించారు. ప్రభుత్వానికి ఎన్ని ఇబ్బందులున్నా రైతు సంక్షేమంఅందిస్తామని తెలిపారు.రైతుకు భరోసా ఇచ్చే శాశ్వత పరిష్కారం కోసం సీఎంచంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎంపవన్ కళ్యాణ్‌లు కృషిచేస్తున్నారని తెలిపారు.ప్రతి రైతుకుటుంబం అభివృద్ధి చెందడమే కూటమి ప్రభుత్వప్రధాన ఉద్దేశమ న్నారు.అనంతరం మంత్రి కందుల దుర్గేష్ తాడిపర్రులో శివాలయం ప్రారంభోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఇదొక శుభ సందర్భంగా అభివర్ణించారు. గ్రామస్థులంతా కలిసి ప్రధాన శివాలయంతో పాటు మొత్తం 9ఉపాలయాల్లో 7ఉపాలయాలు నిర్మించడం, నేడు గ్రామస్థులతో కలిసి ఆలయం ప్రారంభించడం సంతోషంగా

- తరువాయి 2లో..



# రాపిడోతో ఏపీ పర్యాటక శాఖ జోడి..

- దేశంలోనే తొలిసారిగా ‘డ్రైవర్-కం-గైడ్’ సేవలు
- త్వరలోనే విజయవాడ,తిరుపతి,విశాఖపట్నంలో సేవల ప్రారంభానికి సన్నాహాలు

**నిడదవోలు,మేజర్‌న్యూస్ :** పర్యాటకులకు ఆంధ్రప్రదేశ్ అందాలను మరింత చేరువ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రాపిడోసంస్థ సహకారంతో దేశంలోనే తొలిసారిగా ‘డ్రైవర్-కం-గైడ్’ విధానాన్ని ఏపీ పర్యాటకశాఖ ఆవిష్కరించింది. సీఎం చంద్రబాబు నాయుడు, పర్యాటక మంత్రి కందుల దుర్గేష్, ఏపీటీడీసీ ఛైర్మన్ నూకసాని బాలాజీ, పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, టూరిజం ఎండీ, ఏపీటీఏ సీఈవో ఆమ్రపాలి మరియు రాపిడో సహ-వ్యవస్థాపకుడు

- తరువాయి 2లో..

# మెనూ సక్రమంగా అమలు చేయకపోతే చర్యలు..

- ఐటీడీఏ పీవో స్మరణ్ రాజ్





**రంపచోడవరం, మేజర్‌న్యూస్ :** ఏజెన్సీ ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలలో విద్యార్థులకు మెనూ పక్కాగా అమలు చేయాలని, లేకపోతే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారిబచ్చుస్మరణ్‌రాజ్ హెచ్చరించారు రంపచోడవరం మండలం ఇర్లపల్లి బాలికల ఆశ్రమ పాఠశాలను ప్రాజెక్ట్ అధికారి గురువారం ఆకస్మికంగా పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ ఏజెన్సీలో ప్రతి ప్రభుత్వ ఆశ్రమం పాఠశాలలో విద్యార్థులకు సకాలంలో వేడివేడి ఆహార పదార్థాలు తయారు చేసి అందజేయాలన్నారు. విద్యార్థులకు ప్రభుత్వ నిబంధన ప్రకారం ప్రతిరోజుమెనూ పక్కగా చేయాలన్నారు.ప్రతిరోజు విద్యార్థులకు కాచిచల్లార్చిన నీళ్ల ప్రతిరోజు అందజేయాలన్నారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం లెసన్ ప్లాన్లు

- తరువాయి 2లో..




# జిల్లాలో స్కూల్ బస్సుల ప్రత్యేక డ్రైవ్

- నవంబర్ 28 నుంచి డిసెంబర్ 4 వరకూ నిర్వహణ
- భద్రతా తనిఖీలు & ప్రధాన ప్రమాణాలు
- బస్సు తనిఖీలు యాజమాన్యాల బాధ్యత
- లోపాలు కనపడితే కఠిన చర్యలు
- జిల్లా రవాణా అధికారి ఆర్.సురేష్

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లాలోని విద్యాసంస్థల స్కూల్ బస్సుల భద్రతా ప్రమాణాలను తనిఖీ చేయడానికి రవాణాశాఖ నవంబర్28 నుంచి డిసెంబర్ 4 వరకు ప్రత్యేక డ్రైవ్ను నిర్వహిస్తున్నట్లు జిల్లా రవాణా అధికారి ఆర్.సురేష్‌తెలిపారు.

- తరువాయి 2లో..

# జిల్లాల కలెక్టర్లతో చీఫ్ ఎలెక్టోరల్ అధికారి సమీక్ష







**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సీ రివిజన్ (ఎస్ఐఆర్ - సర్), ఇతర ఎన్నికల అంశాలపై గురువారం ఆంధ్రప్రదేశ్ చీఫ్ ఎలెక్టోరల్ అధికారి వివేక్ యాదవ్ వెలగపూడి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఈఆర్ఓలతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జిల్లా అధికారులతో కలిసి హాజరయ్యారు. ఎస్ఐఆర్ పై ఏఈఆర్ఓ, బూత్ లెవెల్ అధికారులకు శిక్షణ కార్యక్రమాలు, సర్ జాబితా మ్యాపింగ్, బీఎల్వోలకు ఐడీ కార్లు పంపిణీ, ఫారం పెండెన్సీ, ఎపీక్‌కార్డులుపంపిణీ,పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ వంటి అంశాలపై చీఫ్ ఎలెక్టోరల్ అధికారి.. అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్షించారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ.. కాకినాడ జిల్లాలో ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సీ రివిజన్(ఎస్ఐఆర్-సర్) కార్యకలాపాలు సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు

- తరువాయి 2లో..

# జిల్లాలో 1.61 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు పూర్తి

**- ధాన్యం సేకరణపై జిల్లా స్థాయిలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు**
**- జేసి మేఘా స్వరూప్**

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లాలో ఖరీఫ్ 2025%-%2026 ధాన్యం సేకరణకు సంబంధించిన వివరాలను సంయుక్త కలెక్టర్ వై.మేఘ స్వరూప్ వెల్లడించారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలో వరి సేకరణ అంచనా 4 లక్షల మెట్రిక్ టన్నులుగా నిర్ణయించినట్లు తెలిపారు. 27.11.2025 నాటికి మొత్తం 34,737 కొనుగోలు కూపన్లు రైతులకు జారీ చేయబడినట్టు వివరించారు. జిల్లాలోని 18 మండలాల్లో ఏర్పాటు చేసిన 201 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా, ఇప్పటివరకు 21,794 రైతుల నుంచి 1,61,611.920 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి ప్రభుత్వం నిర్ణయించిన 48 గంటల గడువులోపే మొత్తం 10,008 మంది రైతులకు ?172.85 కోట్లు చెల్లింపులు చేసినట్టు తెలిపారు. జిల్లాలోని 157 రైస్ మిల్లులు ఈ కొనుగోలు ప్రక్రియలో పాల్గొంటున్నాయని స్పష్టం చేశారు. రైతులు తమ ధాన్యాన్ని 17% తేమ వరకు ఆరబెట్టుకోవాలని సూచించారు. సేకరణకు అవసరమయ్యే గోనె సంచులు జిల్లాలోని 212 రైతు సేవా కేంద్రాల్లో సమృద్ధిగా అందుబాటులో ఉంచినట్టు తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర ప్రకారం కామన్ వెరైటీకి రూ.2,389లు, గ్రేడ్-ఎ వెరైటీకి రూ.2,369లు చెల్లింపులు జరుగుతున్నాయి. రైతుల తరపున ప్రభుత్వం ద్వారా చెల్లించబడే సేవల ప్రకారం గోనె సంచి వినియోగ ఛార్జీ ఒక్కింటికి రూ.4.74, హమాలీ ఛార్జీ క్వింటాకు రూ.22లుగా



నిర్ణయించబడినట్లు వివరించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కావలసిన అన్ని సౌకర్యాలు అందుబాటులోకి తెచ్చినట్టు తెలిపారు. ధాన్యం కొనుగోలు సంబంధిత ఫిర్యాదులు, సందేహాల పరిష్కారం కోసం జిల్లా కలెక్టరు వారి కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. కంట్రోల్ రూమ్ ఉదయం 8.00 గంటల నుండి రాత్రి 8.00 గంటల వరకు పనిచేస్తుంది. రైతులు 8309487151 నంబర్‌కు సంప్రదించవచ్చు అని తెలియచేశారు.

# జిల్లాలో స్కూల్ బస్సుల ప్రత్యేక డ్రైవ్

**మొదటిపేజి తరువాయి**

గురువారం సాయంత్రం రాష్ట్ర ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ మనీష్ కుమార్ సిన్హా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులు దిశా నిర్దేశం పొందారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో 2,000పైగా బస్సులు, నాలుగు ప్రత్యేక బృందాలు ఉదయం-సాయంత్రం సమయంలో క్షేత్ర స్థాయిలో తనిఖీ చేయనున్నారు. వాహన రిజిస్ట్రేషన్, సీటింగ్ కెపాసిటీ, అనుమతులు, అత్యవసర నిష్క్రమణలు, ఎస్కేప్‌హాచ్, అత్యవసర విండోలు, ఫైర్‌డిటెక్షన్& అగ్ని నిరోధక వ్యవస్థలు, అగ్నిమాపక పరికరాలు,స్పీడ్ గవర్నర్ పనితీరు, ఆన్‌బోర్డ్ డయాగ్నస్టిక్స్ నివేదికలు తదితర అంశాలు పరిశీలిస్తారు. జిల్లా రవాణా శాఖ విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ, లోపాలు కనిపిస్తే వెంటనే సరి చేయాలని, నియమాలు పాటించని వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే విద్యాసంస్థలు, తల్లిదండ్రులు కూడా పిల్లల రవాణా భద్రతా అంశాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భవిష్యత్తులో కూడా మార్గదర్శకాలు అనుసరించి ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాల్సిన బాధ్యత యాజమాన్యా లదేనని స్పష్టం చేశారు.

# జిల్లాల కలెక్టర్లతో చీఫ్ ఎలెక్టోరల్ అధికారి సమీక్ష

**మొదటిపేజి తరువాయి**

చేపట్టమన్నారు. ఇందుకు సంబంధించి ఈఆర్ఓ, బీఎల్వోలకు ఈనెల 25 నాటికి శిక్షణా కార్యక్రమాలు పూర్తి చేసామన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారిగాబిఎల్వోలకు 2002,2025 ఓటర్ల జాబితా మ్యాపింగ్ ప్రక్రియ 37.53 శాతం పూర్తయిందన్నారు. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉన్న 1640 బూతు లెవల్ అధికారులకు 1624 మందికి బీఎల్వో ఐడీ కార్డులు పంపిణీ చేశామని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ వివరించారు. ఫారం పెండెన్సీకి సంబంధించి 147 క్లెయిమ్‌లను సకాలంలో పరిష్కరించేందుకు తగినచర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

జిల్లాలో ప్రస్తుతం 1640పోలింగ్ కేంద్రాలు ఉండగా పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్‌లో భాగంగా 185 పోలింగ్ కేంద్రాలు కొత్తగా ప్రతిపాదించడం జరిగిందని జిల్లా కలెక్టర్..చీఫ్ ఎలెక్టోరల్ అధికారికి వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్వో వెంకటరావు, బీసీ కార్పొరేషన్ ఈడీ ఏ.శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఎన్నికల సిబ్బంది, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ‘పోలవరం’ నూతన జిల్లాపై ప్రిలిమినరీ నోటిఫికేషన్ విడుదల

రంపచోడవరం, మేజర్ న్యూస్ : రంపచోడవరం కేంద్రంగా ప్రభుత్వం కొత్తగా ప్రకటించిన పోలవరం నూతన జిల్లా ఏర్పాటుకు వేగంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. అందులో భాగంగా పోలవరం జిల్లా ఏర్పాటుపై ప్రిలిమినరీ నోటిఫికేషన్ గురువారం జీవో విడుదల అయ్యింది. జీవో ఆర్టీ నెంబర్ 1492తో ప్రభుత్వ ఉత్తర్వులను రెవిన్యూ ల్యాండ్స్ డిపార్ట్మెంట్ నుండి స్పెషల్ చీఫ్ సెక్రటరీ టు గవర్నమెంట్ జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్ జిల్లాల పునర్విభజన యాక్ట్-7 ఆఫ్ 1974, జీవో ఆర్టీ నెంబర్ 1378 జిఏ క్యాబినెట్ 1 డిపార్ట్మెంట్ డేటెడ్ 22 7 25 రిఫరెన్స్‌తో ఈ ఉత్తర్వు వెలువడింది.



GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

The Andhra Pradesh Districts (Formation) Act, 1974- Formation of Polavaram District - Headquarters at Rampachodavaram - Preliminary Notification - Orders -Issued.

REVENUE (LANDS.IV) DEPARTMENT

G.O.Rt.No.1492 Dated:27.11.2025
Read the following:

1. Andhra Pradesh Districts (Formation) Act 1974, (Act No.7 of 1974).
2. G.O.Rt.No.1378, GA (Cabinet-I) Department, dt.22.07.2025.
3. The CCLA & Spl.CS, AP., Mangalagiri Lr.No.Coordination-I/3014626/2025. dt.25.11.2025

***

ORDER:-

The appended notification shall be published in Extra-Ordinary issue of Andhra Pradesh Gazette, Dated: 25.11.2025. The Commissioner of Printing Stationery and Stores Purchase, Andhra Pradesh State, Vijayawada is requested to furnish (100) copies of the Gazette notification for the use of the Government.

2. The District Collector, Alluri Sitharama Raju District is requested to publish the preliminary notification in English and Telugu in the District Gazette for information of the public and give wide publicity in all concerned areas as per Rule 4 of A.P. Districts (Formation) Rules, 1984.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)

G. SAI PRASAD
SPECIAL CHIEF SECRETARY TO GOVERNMENT (FAC)

పోలవరం నూతన జిల్లా ఏర్పాటుకు ప్రభుత్వం నుండి గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వడానికి ప్రిలిమినరీ నోటిఫికేషన్ ఇవ్వాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్‌కు ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

జిల్లా ప్రధాన కేంద్రంగా రంపచోడవరం ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిన విషయం విధితమే. కాగా జిల్లా సరిహద్దులు, రెవెన్యూ డివిజన్లు, మండలాలు, గ్రామాలు, జనాభా భౌగోళిక విస్తీర్ణం జనాభా ఇతర వనరులపై ప్రభుత్వానికి తుది నివేదిక అందిన తర్వాత కొత్త జిల్లాపై గెజిట్ నోటిఫికేషన్ వెలువడుతుందని అధికార వర్గాలు పేర్కొన్నాయి.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



**సామర్లకోట, మేజర్ న్యూస్:** సామర్లకోట మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు బుధవారం ఉదయం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్రపటమునకు పూల మాలలు అర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రాజ్యాంగ పరిరక్షణకు సంబంధించి ప్రతిజ్ఞ చేయుట జరిగినది. ఈ కార్యక్రమ మునకు ఎంపీపి బొబ్బరాడ సత్తిబాబు,ఎంపీడీవో కె.హిమ మహే శ్వరీ, ఈవోపిఆర్డిబైరవ మూర్తి,మండల ప్రజాపరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతన్నా మేమున్నాం

**మొదటిపేజి తరువాయి**

ఉందన్నారు. ఇలాంటి అధ్యాత్మిక కార్యక్రమాల వల్ల ఐకమత్యం, భక్తి భావం పెరుగుతుందన్నారు. అంతేగాక మనస్సులు పునీతమవుతాయన్నారు. గ్రామంలోని ప్రజలందరూ కలిసి ఒకే మాట మీద ఉంటూ ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించడం మంచి పరిణామమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రతి గ్రామంలో నిర్వహిస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. తద్వారా మహాత్ముడు కలలుకన్న గ్రామ స్వరాజ్యం సాధించగలుగుతామన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థుల వినతి మేరకు రూ.15 లక్షల గోదావరి పుష్కర నిధులతో తాడిపర్రు గ్రామ శివాలయానికి అప్రోచ్ రోడ్డు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

## రాపిడోతో ఏపీ పర్యాటక శాఖ జోడి..

**మొదటిపేజి తరువాయి**

పవన్ గుంటుపల్లి సమక్షంలో ఏపీ ప్రభుత్వానికి, రాపిడోకు మధ్య ఇటీవల విశాఖలో జరిగిన సిఐఐ సదస్సులో కుదిరిన ఒప్పందం మేరకు ఈ సేవలను అందుబాటులోకి తెస్తున్నట్లు ఏపీ పర్యాటక శాఖ గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ఎంఓయూ ద్వారా రాపిడోలో మంచి రేటింగ్ ఉన్న డ్రైవర్లను ఎంపిక చేసి, వారికి రాష్ట్ర చరిత్ర, సంస్కృతి, ఆతిథ్యం, భద్రతపై వచ్చే నెల నుంచి పర్యాటక శాఖ ప్రత్యేక శిక్షణ ఇవ్వనుంది. త్వరలోనే విజయవాడ, తిరుపతి, విశాఖపట్నంలో ఈసేవలు ప్రారంభించనుంది. రాపిడో యాప్‌లోనే టూరిస్ట్ ఆటోలు/క్యాబ్‌లు, పర్యాటక సర్క్యూట్ల వివరాలుఅందుబాటులో ఉంటాయి. విమానాశ్రయాలు, రైల్వే స్టేషన్లు, బస్టాండ్‌లలో పర్యాటకుల సౌకర్యార్థం ప్రత్యేక కో-బ్రాండెడ్ హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేసి పర్యాటక సేవలను సులభతరం చేయనుంది. దీనివల్ల క్యాబ్, ఆటో డ్రైవర్లకు ఆదాయం కూడా పెరుగుతుంది. టెక్నాలజీ సాయంతో పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ విధానంలో చేపడుతున్న ఈ ప్రాజెక్ట్, పర్యాటక రవాణాలో దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని పర్యాటక శాఖ అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం భారతదేశంలోనే మొట్టమొదటి కార్యక్రమం కాగా, ప్రపంచవ్యాప్తంగా అరుదైన కార్యక్రమాల్లో ఒకటిగా నిలవనుందని మంత్రి కందుల దుర్గేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## మెనూ సక్రమంగా అమలు చేయకపోతే చర్యలు..

**మొదటిపేజి తరువాయి**

ప్రకారం ఒకటికి రెండుసార్లు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయుల పాఠాలు చెప్పాలన్నారు. ఆశ్రమ పాఠశాల ప్రాంగణంలో పారిశుధ్య కార్యక్రమాలు చేయాలన్నారు. పాలు గుడ్లు, కోడి మాంసం, కాయగూరలు, నిత్యవసర సరుకులు వెండర్లు ఏ విధంగా సరఫరా చేయుచున్నది ఆయన ఆరా తీశారు. విద్యార్థులతో ప్రాజెక్ట్ అధికారి భోజనం చేసి ఆహార పదార్థాలు బాగున్నది లేనిది విద్యార్థులను ప్రాజెక్ట్ అధికారి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎవరికైనా అనారోగ్యంగా ఉంటే వెంటనే ఆసుపత్రులకు తీసుకువెళ్లి వైద్య చేయించాలన్నారు. అనంతరం తామరపల్లి, నూనెపల్లి, మీదుగా కొండపల్లి మారుమూల గ్రామానికి రహదారి ఏర్పాటు చేసే విధంగా ప్రాజెక్ట్ అధికారి పరిశీలించారు. ఎన్ని కిలోమీటర్లు ఉన్నది, ఎక్కడెక్కడ వంతెనలు కలవట్లు ఏర్పాటు చేయవలసి ఉన్నది నివేదికల తయారుచేసి సమర్పించాలని సంబంధిత అధికారులను ప్రాజెక్ట్ అధికారి ఆదేశించారు. ప్రాజెక్ట్ అధికారి వెంట గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐ.శ్రీనివాసరావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చైతన్య, ప్రధాన ఉపాధ్యాయులు రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ముంపు మండలాల దేవుడు చంద్రబాబు నాయుడు

**– చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం**
**– హర్షం వ్యక్తం చేస్తున్న టీడీపీ మండల కమిటీ**



**ఎటపాక, మేజర్ న్యూస్ :** రంపచోడవరం జిల్లా ఎటపాక మండలలోని తోటపల్లి గ్రామంలో టీడీపీ నాయకులు బాచిన మల్లేశ్వరరావు ఇంటి వద్ద టీడీపి నాయకుల ఆధ్వర్యంలో గురువారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ మండల కమిటీ నాయకులు మాట్లాడుతూ అందరు హామీలు ఇస్తారు కొందరు మాత్రమే ఆ హామీలను తీరుస్తారు అని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒకటి ఒకటిగా తీరుస్తూ, ప్రజల గుండెల్లో దేవుడు అయ్యాడు అని, 2022 గోదావరి వరదల సమయంలో ముంపు మండలాలను పర్యటించి, జిల్లా కేంద్రం దూరం అవ్వడం వారి పడుతున్న కష్టాలను అడిగి తెలుసుకొని, ఆనాడు ఇచ్చిన హామీ ప్రకారం రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా గా ప్రకటించడం జరిగింది అని, కొందరు హామీలు ఇస్తారు గెలిచినా తర్వాత ఇచ్చిన హామీలను కాలిగా వదిలేస్తారు కానీ, ఇచ్చిన మాట నిలబెట్టుకున్న నాయకుడు చంద్రబాబు నాయుడు అని,ఇలాంటి నాయకులు చాలా అరదు అని వారు అన్నారు.రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లాగా ప్రకటించినందుకు టీడీపీ మండల కమిటీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకి, ఉపముఖ్య మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌కు, నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని వారు అన్నారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి మువ్వా శ్రీనివాస్, ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు, సొసైటీ చైర్మన్ మాచినేని రాజేష్, గ్రామ కమిటీ అధ్యక్షులు బాచినేని మల్లేశ్వర రావు, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు, టీడీపీ మహిళా అధ్యక్షురాలు పాయం దేవి, జనసేన నాయకులు గంగాధర్, రావి మాధవరావు, చంద్ర రఘు, దుద్దుకూరి సతీష్, గుత్తా వెంకటేశ్వరావు, నలజాల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఈఓచే చైతన్య పాఠశాలలో ఎన్.ఎస్.ఎస్.నాసా కాంటెస్ట్ కిట్స్ పంపిణీ



**రావులపాలెం, మేజర్‌న్యూస్ :** ఆధునిక యుగంలో వైజ్ఞానిక ఆవశ్యకతకు అనుగుణంగా సరికొత్త ఆవిష్కరణలకు అడుగులు వేస్తూ, భవిష్యత్తు తరానికి మార్గనిర్దేశం చేస్తున్న ఉపాధ్యాయులకు, విద్యార్థులకు రావులపాలెం మండల విద్యాశాఖ అధికారి బి.శ్రీనివాస రాజు ఎన్.ఎస్.ఎస్. నాసా కాంటెస్ట్ కిట్స్‌ను అందజేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వీరు మాట్లాడుతూ, పిల్లల్లో వైజ్ఞానిక వైఖరిని ఆసక్తిని పెంపొందించడంలో, పాఠశాల స్థాయిలో ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడంలో శ్రీ చైతన్య విద్యాసంస్థలు ముందు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు వైజ్ఞానిక ఆవశ్యకతను పెంపొందించడం మా పాఠశాల ముఖ్య ఉద్దేశమని రీజినల్ ఇంచార్జ్ నరేష్ తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ జగదీష్ మాట్లాడుతూ శాస్త్రీయ ఆవశ్యకతను అందిపుచ్చుకుని ఇటువంటి కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం చాలా సంతోషమని తెలియజేశారు. ఈకార్యక్రమంలో,నాసా ఇంచార్జ్ ఎన్.హారిక, అకాడమిక్ డీన్ నాగేంద్ర, సిబ్యాచ్ ఇంచార్జి వై.ఎస్.ఎన్.మూర్తి, ప్రైమరీ ఇంచార్జ్ కుమారి, ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ రాజేశ్వరి మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

# జాజ్వల్యా పాఠశాల విద్యార్థినికి అంతర్జాతీయ గుర్తింపు

**– ఉత్తర అమెరికా తెలుగు సంఘం నిర్వహిస్తున్న అంతర్జాతీయ బాల రచయితల సమ్మేళనంలో పాల్గొనటానికి ఆహ్వానం**



**ఎటపాక,మేజర్‌న్యూస్ :** ఉత్తర అమెరికా తెలుగు సంఘం తానా ప్రపంచ సాహిత్య వేదిక ప్రతిష్టాత్మకంగా నవంబర్ 30, 2025 ఆదివారం అంతర్జాలంలో 13 గంటల పాటు బాలసాహిత్య భేరి పేరుతో "అంతర్జాతీయ బాల రచయితల సమ్మేళనం" నిర్వహిస్తుంది. ఈ విశేషమైన కార్యక్రమంలో పాల్గొనటానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, అల్లూరి సీతారామరాజు జిల్లా, ఎటపాక మండలం, ఎటపాకలో ఉన్న జాజ్వల్య పాఠశాల విద్యార్థిని కోట సాయి వన్షిక ఎంపికయింది. కథ, వచన కవిత్వం, గేయం, పద్యం విభాగాల్లో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు విద్యార్థిని విద్యార్థులు 101 మంది కార్యక్రమంలో పాల్గొంటారు.

ఈ చిన్నారి గేయం విభాగంలో ఎంపికైందని మూడు నిమిషాల పాటు గేయం వినిపిస్తుందని పాఠశాల కరస్పాండెంట్ సిహెచ్ ఉషారాణి తమ హర్షాన్ని ఒక ప్రకటనలో తెలియజేశారు. విశ్వవిద్యాలయాల వైస్ చాన్స్‌లర్లు, కేంద్రసాహిత్య అకాడమీ అవార్డు గ్రహీతలు, ప్రఖ్యాత బాల సాహితీవేత్తలు, జాతీయ అంతర్జాతీయ ప్రముఖులు పాల్గొంటున్న ఈ అంతర్జాతీయ కార్యక్రమంలో తమ పాఠశాల విద్యార్థినికి అరుదైన అవకాశం కల్పించిన తానా అధ్యక్షులు డాక్టర్ నరేన్ కొడాలికి, తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వాహకులు డాక్టర్ తోటకూర ప్రసాద్‌కి ధన్యవాదాలు తెలియజేశారు.

## సత్యనారాయణ రెడ్డిని పరామర్శించిన వంగ గీత



**యు.కొత్తపల్లి, మేజర్ న్యూస్ :** అమరవల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు కోనపల్లి సత్యనారాయణ రెడ్డి ఇటీవలే చేతికి శస్త్ర చికిత్స చేపించుకున్న సందర్భంగా ఆయన ఇంటికి వెల్లి పరామర్శించిన్న పిఠాపురం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇంచార్జ వంగ గీతా విశ్వనాథ్. అనంతరం ఆయన ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట పిఠాపురం టౌన్ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు రావు మాధవరావు, యు.కొత్తపల్లి మండలం వైఎస్ఆర్సిపి అధ్యక్షులు ఆనాల సుదర్శన్, జ్యోతుల చక్రబ్బాయి, కాపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రావులపాడు హైస్కూల్ విద్యార్థికి జేసి నిశాంతి అభినందనలు




రావులపాలెం, మేజర్ న్యూస్ : రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అమలాపురం కలెక్టరేట్‌లో ఆదివారం సాయంత్రం నిర్వహించిన క్విజ్ పోటీలో జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి ఎస్.షర్మిల సాధించింది. రావులపాడు హైస్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న షర్మిలకు జిల్లా జాయింట్ కలెక్టర్ సుశాంతి, జిల్లా విద్యాశాఖ అధికారి సలీమ్ భాషా చేతులు మీదుగా సర్టిఫికెట్, మెమొంటో ఇచ్చి సత్కరించారు. అలాగే ఎలెక్యుషన్‌లో ప్రథమ స్థానం పొందిన ఎం.పూజితకు సర్టిఫికెట్‌తో డిఈఓ సలీం సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదనరావు, గైడ్ టీచర్ కె.వీ.శేఖర్ పాల్గొన్నారు. విజేతలకు రావులపాలెం మండల విద్యాశాఖ అధికారులు నాగకుమార్, శ్రీనివాస్‌రాజు, జడ్పీటీసీ శ్రీనివాస్, ఎంపీటీసీ ఆశ కిషోర్, సర్పంచ్ సత్యదేవి బాబ్జి, గ్రామ పెద్దలు పెచ్చెటి చిన్నారావు, ఎన్.వెంకన్న, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ జి.త్రిమూర్తులు, గెద్దం శ్రీనివాస్, నాగార్జున, ఉపాద్యాయులు తదితరులు అభినందించారు.

## 30న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం



పెద్దాపురం, మేజర్ న్యూస్ : ఈ నెల 30వ తేది ఉదయం 10.30 గంటలకు పెద్దాపురం మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి పెంకే సత్యవతి అధ్యక్షతన నిర్వహించబడునని, ఎంపిడిఓ కె.వి.సూర్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ ఈ సమావేశంలో పెద్దాపురం మండల ప్రజాపరిషత్ సవరణ బడ్జెట్ 2025-26 మరియు సాధారణ బడ్జెట్ 2026-27 ప్రవేశపెట్టడం జరుగుతుందని, ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, గ్రామ పంచాయతీ సెక్రటరీలు హాజరగునని ఎంపిడిఓ తెలిపారు.


సూర్య
www.suryaa.com
మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678

అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు, మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే సంప్రదించండి. సెల్ : 9032209779

# ఆక్రమణదారుల ఆగడాలు పట్టవా





- రోజురోజుకు వెలుస్తున్న ఆక్రమణలు
- కుచించుకుపోతున్న రాష్ట్రీయ రహదారి
- బొబ్బర్లంక నుంచి రావులపాలెం వరకు ఆక్రమణలు
- పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడం అంటే ఇదేనా
- చోద్యం చూస్తున్న ఇరిగేషన్, ఆర్అండ్‌బి రెవెన్యూ అధికారులు

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ జిల్లాలో ముఖ్యమైన రహదారులలో బొబ్బర్లంక అమలాపురం రాష్ట్రీయ రహదారి అత్యంత కీలకం అలాంటి రహదారి నేడు ఆక్రమణలతో బక్క చిక్కుతున్న ఎవరూ పట్టించుకోవడం లేదు అధికారులు ప్రజాప్రతినిధులు వీటి వంక కన్నెత్తి చూడకుండా చోద్యం చూస్తున్నారు. ఎక్కడైనా ఆక్రమణలు వెలిశాయని అధికారుల దృష్టికి తీసుకువస్తూ ఉంటే అవునా చూసి అరికడతామని అమాయకత్వం వలకబోస్తున్నారు. ఆచరణలో ఏమీ కానరావడం లేదు. జనవరి నెలలో సంక్రాంతి సంబరాలు ఆత్రేయపురం రేవులో జరగనున్నాయి. గతంలో ఉత్సవాలు నిర్వహించినప్పుడు ఆక్రమణల వల్ల చాలా ఇబ్బందులు తలెత్తాయి. ప్రస్తుత ఉత్సవాల్లోనైనా ఆక్రమణలు తొలగిస్తారేమోనని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇరిగేషన్ ఆర్అండ్ బీ అధికారులు మామూలు మత్తులో జోగుతుండడంతో బొబ్బర్లంక అమలాపురం రాష్ట్రీయ రహదారి బొబ్బర్లంక నుంచి రావులపాలెం వరకు ఇరిగేషన్ స్థలాలు, ఆర్ అండ్ బి రోడ్లు కబ్జాకు గురవుతున్నాయి. ముందుగా మేల్కొనకపోతే ఇబ్బందులు తలెత్తక మానవు. కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి నిత్యం లక్షలాదిమంది భక్తులు తరలివస్తుండడంతో బొబ్బర్లంక ఆర్ అండ్ బి రోడ్డు వాహనాల రాకపోకలతో రద్దీగా ఉంటుంది. రోడ్డు వెంబడి ఉన్న ఇరిగేషన్ స్థలాలను కొందరు అక్రమార్కులు ఆక్రమించుకుని రాత్రికి రాత్రే శాశ్వత కట్టడాలు నిర్మించి వాటిని దర్జాగా రోజుకు 800 అద్దెకు ఇచ్చి లక్షలాది రూపాయలు ఆర్జిస్తున్నారు. అడిగిన వారిపై దురుసుగా ప్రవర్తిస్తూ వ్యాపారాలు చేసుకుంటున్నారు. దీంతో వాహనదారులు అటు వెళ్లాలంటే హడలెత్తిపోతున్నారు.

అలాగే వద్దివర్రు నుంచి ఆత్రేయపురం వరకు రావులపాలెం నుంచి వాడపల్లి వరకు కోట్లాది రూపాయలతో నిర్మించిన ఆర్ అండ్ బి రోడ్లు కూడా ఆక్రమణలకు గురవుతున్నాయి. కొద్దిపాటి జాగా ఉంటే వాటిపై అక్రమార్కులు కన్నేసి శాశ్వత కట్టడాలు నిర్మిస్తున్నారు. ఆర్ అండ్ బి రోడ్డుకు రక్షణగా ఇరువైపులా ఏర్పాటు చేసే బెర్ములతో పాటు మరో రెండు అడుగులు రోడ్డు ఆక్రమించి రేకుల షెడ్లు ఏర్పాటు చేస్తున్నా ఆర్ అండ్ బి అధికార యంత్రాంగం నోరు మెదపకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

ఇటీవల ఆక్రమణలపై జిల్లా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ కరటూరి నరసింహారావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన సంగతి తెలిసిందే. ఆయన దారిలో ప్రతి ఒక్కరు నడిస్తే ఈ రోడ్డు ఆక్రమణలు తొలగించి తీర్చిదిద్దితే ఒక పూలబాట అవుతుందనటంలో ఎటువంటి సందేహం లేదు. జిల్లా అధికార్లు, ఆర్ అండ్ బి, ఇరిగేషన్ అధికారులు సంయుక్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి కబ్జాదారుల కోరల నుండి ఇరిగేస్తున్న ఆర్అండ్‌బి స్థలాలు ఆక్రమణలను అరికట్టాలని పలువురు కోరుతున్నారు.

# బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడిగా సత్యనారాయణ



**పెరవలి మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులుగా తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం తీపర్రు గ్రామానికి చెందిన సింహాద్రి వీర సత్యనారాయణ ను నియమిస్తూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఉత్తర్వులు జారీ చేశారు. పెరవలి మండలంలో బిజెపి పార్టీ బలపడటానికి అహర్నిశలు కృషి చేసి ఇంటి పేరు కన్నా బిజెపి సత్యనారాయణగా చిరపరిచితుడైన సత్యనారాయణ సేవలను పార్టీ అధిష్టానం గుర్తించిందని సామాన్య కార్యకర్త నుండి అంచలంచెలుగా ఎదిగి ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా ఎన్నికైన సత్యనారాయణను అభినందిస్తూ పెరవలి మండలం బిజెపి నేతలు, పెరవలి మండలానికి చెందిన తెదేపా, జనసేన నాయకులు సత్యనారాయణకు అభినందనలు తెలియజేశారు.

నవంబర్ 27వ తేదీ గురు వారం పెరవలి మండలానికి చెందిన బిజెపి నాయకులు రంగినీడి గంగా ధర్ రావు, కర్రీ చిన్న, బల్ల లీలా కృష్ణ నాయకులు తీపర్రులోని ఆయన స్వగృహంలో సత్యనారాయణ కలిసి అభినందనలు తెలియజేశారు.

# చైతన్య పాఠశాలలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం






**రావులపాలెం, మేజర్ న్యూస్ :** దేశ ప్రజలందరికీ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం,సౌభ్రౌతృత్వంను కల్పిస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం దినోత్సవ కార్యక్రమమును పురస్కరించుకొని రావులపాలెం శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొదటగా రీజనల్ ఇంచార్జ్ నరేష్, ప్రిన్సిపాల్ జగదీష్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి భారత రాజ్యాగం, భారత దేశ అభివృద్ధికి ఎంతో సహరించిందని పౌరులందరికి సాంఘిక ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని, జాతీయ సమైక్యతను రక్షించిందని, ప్రాథమిక హక్కులను పౌరులు యొక్క విధులను కూడా ఈ రాజ్యాంగంలో పొందుపరిచినట్లు వారు తెలిపారు. ప్రిన్సిపాల్ జగదీష్ పాఠశాల విద్యార్థులచే భారత రాజ్యాంగ ప్రవేశిక ను చదివించారు.

ప్రైమరీ విభాగంలో సోషల్ వీక్ డే శ్రీ ఇండియన్ కాన్స్టిట్యూషన్ డ్రైవ్‌లో భాగంగా, రావులపాలెం శ్రీ చైతన్య స్కూల్ నుండి రావులపాలెం సెంటర్ వరకు విద్యార్థులచే ర్యాలీ మరియు మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ ఇన్చార్జి జి.కుమారి, అకాడమిక్ డీన్.నాగేంద్ర, సి బ్యాచ్ ఇంచార్జ్ వై.ఎస్.ఎన్.మూర్తి, ప్రి ప్రైమరీ ఇంచార్జి రాజేశ్వరి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఈ నెల 29న
# విద్యుత్ సరఫరాకు అంతరాయం

– ఇఇ ఎ.వి.ఎన్.డి.ఎస్.ప్రభాకర్



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో కొత్త లైను వర్క్‌లు మరియు మరమ్మత్తులులో భాగంగా 33/11 కెవి సబ్ స్టేషన్‌లలో శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పెద్దాపురం పట్టణ పరిధిలోని అన్ని ఏరియాలకు మరియు దివిలి సెక్షన్‌లోని 33/11 కె.వి. ఆర్.బి.పట్నం సబ్ స్టేషన్ పరిధిలోని అన్ని ఏరియాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగునని పెద్దాపురం ఎలక్ట్రికల్ ఇఇ ఎ.వి.ఎన్.డి.ఎస్.ప్రభాకర్ తెలిపారు.కావున విద్యుత్ వినియోగదారులు సహకరించవలసినదిగా ఆయన కోరారు.

# ఫీల్డ్ అసిస్టెంట్ సూరిబాబు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఉపాధి సిబ్బంది



**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ :** మండలంలోని కొండపల్లి గ్రామపంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ సూరిబాబు ఇటీవల మరణించడంతో సూరిబాబు కుటుంబానికి గురువారం ఉపాధి హామీ సిబ్బంది కొంత ఆర్థిక సహాయం అందజేశారు.

స్థానిక ఎంపీడీవో ఎల్ యాదగిరిరావు చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంజం జగన్నాథం, మండల అడిషనల్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడు
## అబ్దుల్ కరీం వైద్యం పొందుతూ మృతి



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండ లంలోని రాజవొమ్మంగి గ్రామానికి చెందిన బేరన్ అబ్దుల్ మహమ్మద్ అబ్దుల్ కరీం(19) కాకినాడ ఒక ప్రైవేట్ హాస్పిటల్లో వైద్యం పొందుతూ గురువారం ఉదయం మృతి చెందాడు. స్థానిక కిరాణా వ్యాపారి దావూద్ రెండవ కుమారుడు మహమ్మద్ అబ్దుల్ కరీం గత ఆదివారం రాత్రి రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా స్థానిక పిహెచ్సిలో ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం కాకినాడ రిఫరల్ చేయగా ప్రైవేట్ హాస్పిటల్లో కరీం వైద్యం పొందుతూ మృతి చెందినట్లు బంధువులుతెలిపారు. కరీం మృతదేహానికి పీఎం నిర్వహించి కుటుంబీకులకు అప్పగించారు. ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. చిన్నవాడైనఅందరితో స్నేహభావంతో మెలిగే కరీం మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అల ముకున్నాయి. స్థానిక వ్యాపారస్తులు దుకాణాలు బంద్ చేసికరీం కుటుంబ సభ్యులకు ధైర్యాన్నిచ్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# రాష్ట్రంలో రేరా నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి






- రేరా అథారిటి చైర్మన్ శివారెడ్డి
- జనవరి నుండి కొత్త నిబంధనలు జారీ
- కొనుగోలుదారులకు అండగా అథారిటి
- దేశంలోనే తొలి వ్యక్తిగా నియమించడం పట్ల ప్రభుత్వానికి ధన్యవాదాలు

**కాకినాడ, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ డెవలపర్స్ నుండి భవనాలు కొనుగోలు చేస్తున్న యజమానుల హక్కుల పరిరక్షణకు ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (రేరా) పనిచేస్తుందని అథారిటీ చైర్మన్ ఏ ఆర్ ఈ శివారెడ్డి అన్నారు. క్రెడియ్ కాకినాడ చాప్టర్ ఆధ్వర్యంలో స్థానిక గోదావరి సమావేశ మందిరంలో 6వ జనరల్ బాడి ప్రత్యేక సమావేశానికి క్రెడియ్ కాకినాడ చాప్టర్ అధ్యక్షులు విజయ్ కృష్ణ అధ్యక్షత వహించగా ప్రధాన కార్యదర్శి టీ.వీ.రమణారావు స్వాగతం పలికారు. సమావేశంలో రేరా అథారిటీ రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టి తొలిసారిగా నగరానికి వచ్చిన శివారెడ్డిని క్రెడియ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ దేశంలోనే సివిల్ మరియు జ్యుడిషరీ విభాగాలకు చెందని వ్యక్తులను కేంద్రప్రభుత్వం అథారిటీ చైర్మన్‌గా నియమించడం పరిపాటని అయితే కేంద్రప్రభుత్వం పంపిన లిస్టులో తనను రాష్ట్ర ప్రభుత్వం నియమించిందని చెబుతూ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకున్నారు. తాను బాధ్యతలు చేపట్టి రెండు మాసాలు గడుస్తోందని అన్నారు. రాష్ట్రంలో నిర్మాణరంగాభివృద్ధిపై ప్రత్యేక దృష్టిని పెడుతున్నట్టు ప్రకటించారు. జనవరి నుండి రాష్ట్ర ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని నిర్మాణరంగంలో అనుమతులను జారీ చేయనున్నట్లు తెలిపారు. వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత కల్పిస్తూ రియల్ ఎస్టేట్ మరియు డెవలపర్స్ నుండి అవసరమైన సమాచారాన్ని కోరుతామని అన్నారు. ప్రీ లాంచ్ పేరుతో ప్రజలను మోసం చేసే సంస్థల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని, వాస్తవాలను వివరిస్తూ వినియోగదారులకు సకాలంలో భవనాలు పూర్తిచేసి అందజేయడం ద్వారా ఉభయులకు శ్రేయస్కరమని అన్నారు. రేరా ఆశయాల అమలకు క్రెడియ్ సభ్యులు కూడా తమ వంతు సహాయ సహకారాలు అందించాలని, తద్వారా దేశంలో నిర్మాణరంగమందు ఆంధ్ర మార్గదర్శకంగా నిలుస్తుంది అన్న భావనను ఆయన వ్యక్తం చేశారు. కాకినాడ చాప్టర్ అధ్యక్షులు విజయ్ కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో 22 క్రెడియ్ చాప్టర్లలో సుమారు 1200 మంది సభ్యులు ఉన్నారని రాష్ట్ర అభివృద్ధికి తప్పక తమ వంతు సహకారనందిస్తామని ప్రకటించారు. తమ రాష్ట్ర సంఘ పూర్వ అధ్యక్షులు రేరా అథారిటీ చైర్మన్‌గా శివారెడ్డి బాధ్యతలు చేపట్టడం తమ అందరికీ గర్వకారణంగా ఉందని అన్నారు. అథారిటీ చైర్మన్ శివారెడ్డితో ఉన్న పరిచయాన్ని సభ్యులందరూ గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో క్రెడియ్ కాకినాడ కమిటీ ప్రధాన కార్యదర్శి రమణారావు, చైర్మన్ నెక్కంటి శ్రీనివాస్, కోశాధికారి పురం రాంబాబు, ఉపాధ్యక్షులు జివిఎస్టి రాయుడు, జాతీయ లా కమిటీ సభ్యులు విఎస్ ప్రసన్న, రాజమండ్రి క్రెడియ్ చాప్టర్ చైర్మన్ సురవరపు శ్రీనివాస్, అధ్యక్షులు మన్యం ఫణి కుమార్, జాతీయ కమిటీ సభ్యులు శేఖర్ రెడ్డి, సీతారామరెడ్డి, విశాఖపట్నం క్రెడియ్‌చాప్టర్ అధ్యక్షులు అశోక్, తుని క్రెడియ్ చాప్టర్ అధ్యక్షులు డి.సాయి, కాకినాడ క్రెడియ్ చాప్టర్ కార్యనిర్వాహక సభ్యులు దేవత శేఖర్, బలరాం, స్వప్న సౌధ చంద్రశేఖర్, ఎమ్.ఎన్.ఆర్.చక్రధర్, ఉదయభాను, సుంకర సురేష్, అడపా వాసు, ఎస్.రాంబాబు, ముద్రగడ శ్రీనివాస్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఐఐఎఫ్ఎల్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగులు పంపిణీ




**పిఠాపురం, మేజర్ న్యూస్ :** ప్రముఖ ఫైనాన్స్ సంస్థ ఐఐఎఫ్ఎల్ పిఠాపురం బ్రాంచ్ ఆధ్వర్యంలో... పిఠాపురం స్థానిక అగ్రహారం నందు గల సిబిఎం మున్సిపల్ ప్రైమరీ పాఠశాలలో గల 40 మంది విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ డిఎం రౌతు ప్రసన్న కుమార్ మాట్లాడుతూ... తమ ఐఐఎఫ్ఎల్ సంస్థ ద్వారా చేపడుతున్న వివిధ సేవా కార్యక్రమాలలో భాగంగా... పిఠాపురం బ్రాంచ్ నుండి స్థానిక అగ్రహారం మున్సిపల్ ప్రైమరీ పాఠశాలలో గల 40 మంది విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. తమ సంస్థ వివిధ ప్రాంతాలలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ఎల్ సంస్థ బీఎం నక్క నాగ భూషణం, ఆశిష్, శంకర్, బాలరాజు, సామాజిక సేవా కార్యకర్త నల్లమిల్లి అర్పణ కుమార్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు ఎం. రమణ, సతీష్, పి.దుర్గా దేవి, అశ్విని దేవి, జగదీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# పంచభూతాలలో నీరు అత్యంత ప్రధానమైనది

- విశ్వవిజ్ఞాన ఆధ్యాత్మిక పీఠాధిపతి ఉమర్ ఆలీషా



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పంచ భూతాలలో నీరు అత్యంత ప్రధానమైనదని, ఒక్క నీటి చుక్క కూడా వృథా పోకుండా కాపాడుకోవాలని, లేకపోతే భవిష్యత్తులో నీటి యుద్ధములు వస్తాయని శ్రీ విశ్వవిజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠాధిపతి ఉమర్ అలీషా అన్నారు. పిఠాపురం జిల్లా కోర్టు ఆవరణలో ఉమర్ అలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్ ను 11వ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి ఎం. శ్రీహరితో కలిసి ఆవిష్కరించారు. శ్రీ మంతెన సుబ్బరాజు జ్ఞాపకార్థం వారి కుమార్తె ముదునూరి సూర్యావతి మినరల్ వాటర్ ప్లాంట్ ను బహూకరించారు. నా మొక్క నా శ్వాస అనే కార్యక్రమం ద్వారా కోర్టు ఆవరణలో... 36 మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతీ ఒక్కరూ 3 మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని ఉమర్ అలీషా పిలుపునిచ్చారు. న్యాయమూర్తి శ్రీహరి మాట్లాడుతూ... వాటర్ ప్లాంట్ తో పాటు కోర్టు ఆవరణలో మొక్కలు నాటించిన ఉమర్ అలీషా కు, ట్రస్ట్ కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మెరుగు రాజా రావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఫణింద్ర, సూపరింటెండెంట్ శాంతి ప్రియ, మున్సిపల్ కమిషనర్ పి. రాజు, న్యాయమూర్తి శ్రీహరి, పీఠం కన్వీనర్ పేరూరి సూరిబాబు, రేఖ ప్రకాష్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అల్లవరపు నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్న అన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి నిత్య అన్నదాన పథకానికి గురువారం హైదరాబాద్ ఎస్సార్ నగర్‌కు చెందిన ఆవాల వెంకట సుబ్బారావు, ఆవాల శ్రీ వీర వెంకట లక్ష్మి ఇషాన్వి, వారి కుటుంబ సభ్యులు రూ. 1,00,116లు విరాళంగా సమర్పించారు. వీరికి అర్చకులు శేష వస్త్రములతో సత్కరించి స్వామి చరిత్ర గురించి వివరించారు. చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.

## ప్రకృతి వ్యవసాయంలో మెరుగైన దిగుబడి

- డిపిఎం తాతారావు



**పెరవలి, మేజర్ న్యూస్ :** ప్రకృతి వ్యవసాయంలో మెరుగైన నాణ్యమైన దిగుబడి వస్తుందని డీపీఎం తాతారావు అన్నారు. నవంబర్ 27వ తేదీ గురువారం తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం ముక్కామల గ్రామంలో సాగు చేస్తున్న రైతుల పొలాలను జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ తాతారావు, డివిజన్ ఏడిఏ శ్రీనివాస్ సమక్షంలో గ్రామంలో పంట పొలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డ్రం సీడింగ్ టెక్నాలజీ ద్వారా పంటలను సాగు చేయడం వల్ల పంటల దిగుబడి పెంచవచ్చని అదేవిధంగా ప్రకృతి వ్యవసాయ సాగు విధానం ఆరోగ్యకరంగా ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, గ్రామ రైతులు ఈ ప్రకృతి విధాయ సాధన చేయడానికి ముందుకు వచ్చారు. రానున్న దాల్వా పంటలో డ్రమ్ సీటింగ్‌లో సాగు చేస్తా మని రైతులు వివరించారు. ఈ గ్రామంలో ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించడానికి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎంతగానో కృషి చేస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు ఎగ్జిక్యూ టివ్ రామకృష్ణ, అగ్రికల్చర్ ఏవో మేరీ కిరణ్, నిడదవోలు సూర్యనారాయణ, ఉమ్మడి రాముడు, వెంకటకృష్ణ, ముత్యాలు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నవరప్పాడు వెంకన్న ఆలయ హుండీ లెక్కింపు



**పెరవలి, మేజర్ న్యూస్ :** అన్నవరప్పాడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానములో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉన్నతాధికారులు ఆదేశముల మేరకు నవంబర్ 27 వ తేదీ గురువారం జి సత్య వరప్రసాద్ తనిఖీదారు వారి పర్యవేక్షణలో ఆలయ ధర్మకర్తల మండల సభ్యులు, గ్రామస్తులు, భక్తులు సమక్షంలో శ్రీవారి సేవకులుచే హుండీలు లెక్కింపు జరుపగా 41 రోజులకుగాను ప్రధాన హుండీల ద్వారా రూ 6,02,141/లు మరియు అన్నదాన హుండీ ద్వారా రూ 7910/లు వెరసి రూ 6,10,051 ఆదాయం సమకూరినది మరియు బంగారం 11 గ్రాములు, వెండి 150 గ్రాములు వచ్చినవి విదేశీ కరెన్సీ వచ్చి ఉండలేదు అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు, గ్రామస్తులు, భక్తులు శ్రీవారి సేవకులు పాల్గొన్నారు అని ఆలయ కార్యనిర్వహణాధికారి మీసాల రాధాకృష్ణ తెలియజేశారు.

# అత్యాధునిక వంటశాల సిద్ధం... అహ్లాదకరమైన భోజన అనుభూతికి వేదిక





- పాఠశాల ఆవరణలో నూతన వంటగది భవనం ప్రారంభించిన కూటమి నాయకులు వాసంశెట్టి సత్యం
- కూటమి ప్రభుత్వంలో విద్యకు అధిక ప్రాధాన్యత
- విద్యార్థుల ఆరోగ్యమే లక్ష్యంగా..రూ.12 లక్షలతో వంటశాల నిర్మాణం

**కె.గంగవరం, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ.. విద్యాలయాలకు అవసరమైన సదుపాయాల కల్పనకు నిధులు మంజూరు చేస్తుందని, విద్యార్థులకు పరిశుభ్రమైన నాణ్యతతో కూడిన భోజన సదుపాయాలు కల్పించాలనే లక్ష్యంతో వంటశాల నిర్మాణం చేపట్టడం జరిగిందని కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. కె.గంగవరం మండలం తామరపల్లి గ్రామంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మనబడి-మన భవిష్యత్తు పథకం కింద రూ.12 లక్షలతో నిర్మించిన వంటశాలను, మరుగుదొడ్లను మండల విద్యాశాఖ అధికారి ఏ నాగరాజు, తహసిల్దార్ శ్రీరాం ప్రసాద్, కూటమి పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు సమక్షంలో సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారధ్యంలో విద్యా వ్యవస్థలో పలు సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. విద్య ద్వారానే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉన్నందున విద్యా రంగానికి అధికంగా నిధులు కేటాయిస్తున్నారన్నారు. విద్యార్థి దశ చాలా కీలకమైనదని, చిన్ననాటి నుంచి సక్రమమైన మార్గంలో విద్యార్థులను నడిపించడం ద్వారా భావి భారత పౌరులుగా ఎదుగుతారన్నారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదేశాల మేరకు పాఠశాలలో నిర్మించిన వంటశాలను ప్రారంభించడం జరిగిందన్నారు. విద్యకు సంబంధించి ఏ సమస్యలున్న సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా సహకరిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగేలా, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీరామ్ ప్రసాద్, మండల విద్యాశాఖ అధికారి ఏ నాగరాజు, గ్రామ సర్పంచ్ తోకల మంగ, ఉప సర్పంచ్ బోయపాటి మంగాదేవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.వెంకట సుబ్బారావు, మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ సురేంద్ర రెడ్డి, టిడిపి మండల ప్రచార కార్యదర్శి చిల్లి నాగేశ్వరరావు, గన్ని శ్రీను, కంచుమర్తి బాబురావు, కూటమి పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# శంకర నేత్రాలయ ఉచిత కంటిపొర చికిత్స శిబిరం ప్రారంభం



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట శ్రీ భీమేశ్వర ఆలయం వద్ద శంకర నెత్రాలయ కంటి వైద్యాశాల, ఎర్నేని కుటుంబం, నటరాజ నాట్యంజలి (అమెరికా) ల సహకారంతో 27వ తేదీ నుండి డిసెంబర్ 3వ తేదీవరకు జరగనున్న ఉచిత కంటిపొర చికిత్స శిబిరాన్ని కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్,పెద్దాపురం శాసన సభ్యులు నిమ్మకాయల చినరాజప్ప,డిసిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి బాబు లు గురువారం ఉదయం ప్రారంభించారు.ఈ శిబిరం నందు శ్రీ కంటి పరీక్షలు నిర్వహించి ఆపరేషన్లు అవసరైన వారికి డిసెంబర్ 1 నుంచి 5వ తేదీ వరకు సుమారు 5 కోట్ల విలువుగల అత్యాధునికమైన బస్సులలో కంటి ఆపరేషన్లు నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు గడ్డమనుగు శివ, కందూరి శ్యామ్,మీసాల సునీత ధర్మకర్తల మండలి ఛైర్మన్ కంటే జగదీష్ మోహన్ లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బల్ల నీలకంఠం,కూటమి నాయకులు విత్తనాల వెంకటరమణ,బడుగు శ్రీకాంత్,సరోజ వాసు,అడబాల కుమారస్వామి కౌన్సిలర్ బలుసు వాసు, ఆలయ కార్యనిర్వాహనాధికారి బళ్ళ నీలకంఠ, సూపరింటెండెంట్ మరియు,ధర్మకర్తల మండలి సభ్యులు చీమలకొండ వీరభద్ర ప్రసాద్ రావు,తాతపూడి సత్య అరుణ్ వంశీ,గోల్తి సత్యనారాయణ,కంచర్ల సుష్మా మోహిని తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్య నిర్వహణ పురపాలక సంఘంలో అస్తవ్యస్తం

- ధ్వజమెత్తిన కౌన్సిల్ సభ్యులు
- పారిశుద్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఛైర్‌పర్సన్, వైస్‌ఛైర్మన్లు సూచన



**పెద్దాపురం,రూరల్,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం పురపాలక సంఘంలో పారిశుద్య నిర్వహణ అస్తవ్యస్తంగా ఉందని, దానిపై శానిటరీ ఇన్‌స్పెక్టర్ అలసత్వమే ముఖ్య కారణమని వైస్‌ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారులు తెలిపారు. గురువారం పెద్దాపురం పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం కమీషనర్ కె.శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వైస్‌ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్ మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు త్రాగునీరు, వీధిలైట్లు, పారిశుద్యంపై దృష్టిపెట్టాలని, తెలిపారు. అలాగే పారిశుద్యం నిర్వహణలో శానిటరీ సిబ్బంది అలసత్వం కనిపిస్తుందని దానిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కమీషనర్‌కు సూచించారు. 1వ వార్డు కౌన్సిలర్ ఆరెళ్ళ వీర్రాఘువ మాట్లాడుతూ పెద్దాపురం పురపాలక సంఘానికి ఎల్‌ఆర్‌ఎస్, బిపిఎస్ నిధులు ఎంత వచ్చాయి, ఆ నిధులతో ఎంత అభివృద్ధి చేశారు, దానిపై వివరణ కోరుతూ, దానిపై సమాచారం పూర్తిగా తెలియజేసేవారకు తాను నిరసన వ్యక్తం చేస్తున్నానని, ఛైర్‌పర్సన్ ఛాంబర్ వద్ద కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. దీనిపై ఛైర్‌పర్సన్, వైస్‌ఛైర్మన్లు కలుగజేసుకుని ఆ నిధులపై వెంటనే ప్రత్యేక సమావేశం నిర్వహించి, తదుపరి అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించగా, దానికి మున్సిపల్ అధికారులు అంగీకరించడంతో కౌన్సిలర్ రాఘవ నిరసన నుంచి విరమించుకున్నారు. అనంతరం 7వ వార్డు కౌన్సిలర్ విజ్ఞపు రాజశేఖర్ మాట్లాడుతూ ప్రస్తుతం చేపడుతున్న ఇంటి పన్నుల నేపథ్యంలో అధిక మొత్తంలో ఇంటి పన్నులు వస్తున్నాయని, వాటిపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. 21వ వార్డు కౌన్సిలర్ గోకేడ అప్పారావు తన వార్డులో బోర్ ఏర్పాటు విషయంలో ఒకానొక దశలో ఛైర్మన్ పోడియం వద్ద కూర్చుని మున్సిపల్ అధికారుల తీరుకు నిరసన వ్యక్తం చేశారు. ఛైర్‌పర్సన్, వైస్‌ఛైర్మన్లు కలుగజేసుకుని ఆ బోరుకు మరోసారి సాయిల్ టెస్టులు నిర్వహించాలని హామీ ఇవ్వడంతో ఆయన ఆందోళన విరమించారు. అనంతరం పలువురు కౌన్సిలర్లు ఆయా వార్డులలోని సమస్యలపై సమావేశంలో లేవనెత్తారు. ఈ కార్యక్రమంలో రెండవ వైస్‌ఛైర్‌పర్సన్ కన కాల మహాలక్ష్మీ, మున్సిపల్ మేనేజర్ యు.జ్యోతిరాణి, మున్సిపల్ డిఇ ప్రకాశరావు, ఆర్వో అచ్యుతరాజు, ఏఇలు ఉమమహేశ్వరి, పి.వి.సుధాకర్, ఉమామహేశ్వరి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఆదినారాయణ, ఆర్‌ఐ గంగాధర్, కౌన్సిలర్ గుమస్తా అత్తిలి వీర్రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రజాదర్బార్



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** రాజవొమ్మంగి మండలపరిషత్ కార్యాలయం వద్ద శుక్రవారం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ కమిటీ ఛైర్మన్ మిరియాల శిరీష భాస్కర్ ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ నిర్వహించనున్నట్లు మండల టీడీపీ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, కార్యదర్శి గంగాధర్ తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడుఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఉ దయం:10గంటలకు రాజవొమ్మంగి జిల్లా పరిషత్ పాఠశాలలో నూతనంగా మంజూరు అయిన అదనపు తరగతి గదులు పనుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. ఉదయం:10.30 గంటలకు రాజవొమ్మంగి మండలం పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) కార్యాలయ ఆవరణలో నిర్వహించే ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం: 2.30 గంటలకు నిర్వహించే కార్యకర్తలు సమావేశంలో పాల్గొంటారన్నారు.ఈ కార్యక్రమానికి నియోజకవర్గం పార్టీ పరిశీలకులు కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్ హాజరవుతారన్నారు. కూటమి పార్టీల మండలపార్టీల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు మరియు అనుబంధ సంఘాల ప్రతినిధులు, నామినేటెడ్ పదవుల సభ్యులు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

## ఇంగ్లీష్ చేతిరాతపై విద్యార్థులకు ఉచిత శిక్షణ



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** స్థానిక ఆంధ్ర కేసరి ప్రకాశం పురపాలక ఉన్నత పాఠశాల పూర్వపు విద్యార్థి కె వి ఎస్ ఎస్ ప్రసాద్ విద్యను దాచు కోకు పదిమందికి పంచు అన్న గాంధీజీ సూక్తి అనుసరించి పదవి విరమణ పొందిన తర్వాత కూడా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా ఇంగ్లీష్ హ్యాండ్ రైటింగ్ పై శిక్షణకల్పిస్తున్నారు. పిఠాపురం ఏకేపీఎం నందు చదివిన పూర్వ విద్యార్థులు అందరూ కలిసి గురువారం పాఠశాలను సందర్శించి వారు ఏ విధంగా అభివృద్ధి చెందారో విద్యార్థులకు తెలియజేస్తూ వారిలో ప్రేరణ కలిగించారు. పోలీస్ డిపార్ట్మెంట్ నందు సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా పనిచేసి రిటైర్ అయిన షేక్ గణేష్ వలీ, అసిస్టెంట్ ఇంజనీర్‌గా రిటైరైన అల్లిబోయిన సత్యనారాయణ, కాంట్రాక్టర్ మరియు సామాజిక వేత్త సోము సత్యనారాయణ, అడ్వకేట్‌గా పని చేస్తూన్న (నోటరీ) తటవర్తి సురేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పదవి విరమణ పొందిన గుబ్బల రాజు పాల్గొని విద్యార్థులకు వారి స్వ అనుభవాలతో ప్రేరణ కలిగించారు. శ్రీ కృష్ణమూర్తి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా హ్యాండ్ రైటింగ్ ప్రాక్టీస్ పుస్తకాలను విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాకపల్లి రాజు ద్వారా విద్యార్థులకు బహుకరించారు. ప్రధానోపాధ్యాయులు వాకపల్లి రాజు మాట్లాడుతూ.. పూర్వపు విద్యార్థులు ఈ విధంగా సేవ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయులు లోవ వరాజు, కృష్ణార్జున, సునీత తదితరులు పాల్గొన్నారు.

## పోటీలలో విజేతలకు బహుమతి ప్రధానం



**పెరవలి, మేజర్ న్యూస్ :** కానూరు గ్రామంలో అక్కిన చంద్రయ్య జిల్లా పరిషత్ హై స్కూల్లో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన పోటీలలో విజేతలకు నవంబర్ 27వ తేదీ గురువారం ప్రధానోపాధ్యాయులు అధ్యక్షతన సమావేసము ఏర్పాటు చేసి వివిధ పోటిలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేయడము జరిగినది. ఈ సమావేశములో కానూరు సర్పంచ్ భావన మధుపూర్ణ చందు, గ్రామ సొసైటి కార్యదర్శి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.